


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 27-10-2023 సంపుటి : 06 సంచిక : 53 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఎక్కడా వెనకడుగు వేయలేదు.. సామాజిక సాధికార యాత్ర గురించి సీఎం జగన్ ట్వీట్



గుంటూరు: ఏపీ అధికార పక్షం వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రపై ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. ఈ నాలుగేళ్లలో జరిగిన సామాజిక న్యాయాన్ని బస్సు యాత్రలో ఎలుగెత్తి చాటాలని, తద్వారా రాబోయే రోజుల్లో పెత్తందారులతో జరిగే యుద్ధంలో పేదవాడి విజయానికి బాటలు వేయాలని ఆకాంక్షించారాయన. మన ప్రభుత్వంలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశచరిత్రలోకూడా మునుపెన్నడూ చూడనిది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించింది. గత 53 నెలల కాలంలో రూ. 2.38 లక్షల కోట్ల డీబీటీలో 75శాతం ఈ వర్గాలకు చేరడమే దీనికి నిదర్శనం అని సీఎం జగన్ తన ట్వీట్‌లో ప్రస్తావించారు. చట్టం చేసి నామినేటెడ్ పదవుల్లో 50శాతం ఈ వర్గాలకు ఇస్తూ పట్టం కట్టిన ప్రభుత్వంకూడా మనదే. పెత్తందారీ పోకడలున్న వ్యక్తులు, శక్తులు అడుగడుగునా అడ్డుపడ్డా ఎక్కడా వెనకడుగు వేయలేదు. రాబోయే రోజుల్లోకూడా పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరగబోతోంది. ఈరోజు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సామాజిక సాధికార యాత్ర" ద్వారా వీరంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనించాలి. పేదవాడి విజయానికి బాటలు వేయాలి అని ట్వీట్‌లో పేర్కొన్నారాయన. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు.. వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార యాత్రకు సిద్ధమైంది. ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ఈ యాత్ర ప్రారంభం అయ్యింది. నేటి నుంచి నవంబర్ 9 వరకు మొదటి విడత బస్సుయాత్ర జరగనుంది.

బస్సు యాత్ర షెడ్యూల్

అక్టోబర్ 26 – ఇచ్చాపురం, తెనాలి, శింగనమల
అక్టోబర్ 27 – గజపతినగరం, నరసాపురం, తిరుపతి
అక్టోబర్ 28 – భీమిలి, చీరాల, పొద్దుటూరు
అక్టోబర్ 30 – పాడేరు, దెందులూరు, ఉదయగిరి
అక్టోబర్ 31 – ఆముదాలవలస, నందిగామ, ఆదోని
నవంబర్ 1 – పార్వతీపురం, కొత్తపేట, కనిగిరి
నవంబర్ 2 – మాడుగుల, అవనిగడ్డ, చిత్తూరు
నవంబర్ 3 – నరసన్నపేట, కాకినాడ రూరల్, శ్రీకాళహస్తి
నవంబర్ 4 – శృంగవరపుకోట, గుంటూరు ఈస్ట్, ధర్మవరం
నవంబర్ 6 – గాజువాక, రాజమండ్రి రూరల్, మార్కాపురం
నవంబర్ 7 – రాజాం, వినుకొండ, ఆళ్లగడ్డ
నవంబర్ 8 – సాలూరు, పాలకొల్లు, నెల్లూరు రూరల్
నవంబర్ 9 – అనకాపల్లి, పామర్రు, తంబళ్లపల్లె

ఆదివారాలు మినహా రోజూ రాష్ట్రవ్యాప్తంగా 3 ప్రాంతాల్లో ప్రతిరోజూ యాత్ర ఉంటుంది. మొత్తంగా డిసెంబర్ 31 వరకూ 60 రోజుల పాటు సభలు జరుగుతాయి. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారు. జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించడమే ఈ యాత్ర ఉద్దేశం. ఎమ్మెల్యేలు, స్థానిక సమన్వయకర్తలు ఈ బస్సు యాత్రకు అధ్యక్షత వహిస్తారు.

# కోర్టుల్లో ఏం జరుగుతోంది



విజయవాడ, అక్టోబరు 26, చంద్రబాబుకి బ్లాక్ ఫ్రైడే .. కోర్టుల్లో వరుస ఎదురుదెబ్బలు స్కిల్ స్కాం అవినీతి కేసులో అరెస్టైన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి శుక్రవారాలు కలిసి వస్తున్నట్టు కనిపించడం లేదు... జైలుకి వెళ్లిన నటి నుంచి ఆయనకు అన్నీ బ్లాక్ ఫ్రైడేలే ... కోర్టుల్లో వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. అటు సుప్రీంకోర్టులో.. విజయవాడలోని సీఐడీ కోర్టులోనూ తాజా శుక్రవారం ఆయనకు ఎలాంటి ఊరటా లభించలేదు. దీంతో టీడీపీ శ్రేణులు డీలా పడిపోతున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో స్కాం చేశారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని ఏపీ ఏసీబీ అరెస్ట్ చేసి జైలు పాలు చేసింది... ఆయన పేరుమోసిన లాయర్లను పెట్టుకుని బెయిల్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఏవీ ఫలించడం లేదు.. విజయవాడ సీఐడీ కోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు ఎక్కడకు వెళ్లినా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి ... విచిత్రమేంటంటే ఆయన బెయిల్ కోసం పెట్టకున్న పిటీషన్లన్నీ దాదాపు శుక్రవారం నాడే విచారణకు రావడం... రిజెక్ట్ అవ్వడం కామన్ అయిపోతోంది ...తాజాగా సైబర్‌నెట్ స్కామ్ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు వేసిన పిటిషన్‌ను విచారణ అనంతరం సుప్రీం కోర్టు శుక్రవారం వాయిదా వేసింది .చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా, ఏపీ ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు... పిటిషనర్‌పై మూడు ఎఫ్‌ఐఆర్‌లు ఉన్నాయి.. ఒక దానికి సంబంధించిన తీర్పు రిజర్వు అయ్యింది... ఆ క్రమంలో సైబర్‌నెట్ కేసులో అరెస్ట్ చేయవద్దని ఇప్పటికే కోర్టు చెప్పిందిఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాది రంజిత్‌కుమార్ తన వాదనలు వినిపిస్తూ .. ఒక వ్యక్తి కస్టడీలో ఉన్నప్పుడు మళ్లీ అరెస్ట్ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ..చంద్రబాబు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోందని .. ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో తెలిపామని స్పష్టం చేశారు...వాదనలు విన్న ధర్మాసనం విచారణను నవంబర్ ఎనిమిదవ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది ... స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని చంద్రబాబు తరపు లాయర్లకు గుర్తు చేసినప్పటికీ... ధర్మాసనం ఆ క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడిన తర్వాతనే ఫైబర్‌నెట్ కేసును పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. క్వాష్ పిటిషన్‌పై తీర్పును నవంబర్ ఎనిమిదవ తేదీన వెల్లడిస్తామంది ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. అయితే ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ ఎనిమిదవ తేదీకి కాకుండా.. తొమ్మిదవ తేదీకి వాయిదా వేయాలని చంద్రబాబు లాయర్ లూథ్రా ధర్మాసనానికి విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత ఇబ్బంది రీత్యా తదుపరి విచారణను ఒక్కరోజు పొడిగించాలని కోరారు... ధర్మాసనం ఆ విజ్ఞప్తిని మన్నించి.. నవంబర్ తొమ్మిదివ తేదీనే విచారణ చేపడతామని తెలిపింది... అంతవరకు చంద్రబాబును అరెస్ట్ చేయొద్దని.. పీటీ వారెంట్‌పై యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. ఇక చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే పక్షాల వాదనలు పూర్తి అయ్యాయిసెక్షన్17–ఏ మీదనే వాడివేడి వాదనలు జరిగాయి ... వాదనలు ముగిసే సమయంలో చంద్రబాబు తరపు లాయర్ హరీశ్ సాల్వే మధ్యంతర బెయిల్ కోసం విజ్ఞప్తి చేశారు. కానీ, కేసులో ప్రధాన వాదనలు విన్నామని.. ఈ సమయంలో మధ్యంతర బెయిల్ ప్రస్తావన ఉండబోదని.. నేరుగా తుది తీర్పే ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో తీర్పు ఎలా ఉండబోతుందా? అనే ఉత్కంఠత సర్వత్రా ఏర్పడింది. మరోవైపు ఫైబర్ నెట్ కేసు పిటిషన్‌ను వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం తాలూకు ప్రభావం శుక్రవారం సీఐడీ కోర్టులో పీటీ వారెంట్ పిటిషన్ జరిగే విచారణపై కూడా పడింది.. ఏపీ సీఐడీ చంద్రబాబును విచారించేందుకు పీటీ వారెంట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే..దీనిపై విచారణ చేపట్టిన కోర్టు.. చంద్రబాబును కోర్టులో హాజరు పర్చాలని కూడా ఆదేశించింది. కానీ, సుప్రీం కోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండడంతో.. అది వాయిదా పడుతూ వస్తోంది... ఈ క్రమంలో శుక్రవారం జరగాల్సిన విచారణ సైతం వాయిదా పడింది.. దాంతో ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును కోర్టులో హాజరుపరచాల్సి వస్తే.. మళ్లీ అరెస్ట్ చేస్తారేమోననే ఆందోళన టీడీపీ శ్రేణుల్లో కనిపిస్తోందిలీగల్ ములాఖత్‌ల సంఖ్య పెంచాలని చంద్రబాబు తరపు లాయర్లు వేసిన పిటిషన్‌ను శుక్రవారం అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం కొట్టేసింది. .. ములాఖత్‌ల సంఖ్య పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని చంద్రబాబు లాయర్లు కోరారు. చంద్రబాబు కేసుల విచారణ వివిధ కోర్టుల్లో ఉన్నందున ములాఖత్‌ల సంఖ్య మూడుకు పెంచాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. అయితే.. అలా చేయడం సాధ్యం కాదని కోర్టు తెలిపింది. కౌంటర్ దాఖలు చేయాలంటూ ఏపీ సీఐడీని ఆదేశించింది. .. తాజాగా శుక్రవారం ఈ పిటిషన్ ఏసీబీ కోర్టు ముందుకు రాగా.. కోర్టు కొట్టేసింది. ప్రతివాదుల్ని చేర్చకపోవడంతో ఈ పిటిషన్ విచారణకు అర్హత లేదని తిరస్కరిస్తూ.. సరైన లీగల్ ఫార్మట్‌లో దాఖలు చేయాలంటూ చంద్రబాబు తరపు లాయర్లకు సూచించింది ... మొత్తంగా చూస్తే అరెస్ట్ తర్వాత ప్రతి శుక్రవారం చంద్రబాబుకి బ్లాక్ ఫ్రైడేగానే మారినట్లు కనిపిస్తోంది...

## నేడు కల్లూరులో స్పందన కార్యక్రమం




కర్నూలు అక్టోబర్ 26 విభారె న్యూస్. నేడు (శుక్రవారం) కల్లూరులో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సృజన గురువారం పాత్రికేయులకు తెలిపారు. కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలనుండి ప్రజలనుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కలెక్టర్ కోరారు.

## నేడు దొర్నిపాడు గ్రామ సచివాలయం లో స్పందన కార్యక్రమం : జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 26:–వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో (ఎంపిడిఓ ఆఫీస్ దగ్గర) మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# రాహుల్, ప్రియాంకలపైనే భారం...



హైదరాబాద్, అక్టోబరు 26, ): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఇప్పటికే విజయభేరి బస్సు యాత్ర తొలి విడత సక్సెస్ కాగా? రెండో విడత యాత్రకు సిద్ధమవుతోంది. మరోసారి రాహుల్, ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనకు రానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నేత,ఎంపీ రాహుల్ గాంధీ,తన సోదరి,పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తో కలిసి అక్టోబర్ 18న ములుగు జిల్లా బహిరంగ సభలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం రాహుల్ గాంధీ అక్టోబర్ 19, 20 తేదీల్లో ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాలో పర్యటించారు. ఈ ప్రచారంలో భాగంగా వచ్చే నెల మొదటి వారంలో రెండో విడత బస్సు యాత్ర లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ సిద్ధమయ్యారు. ఆయన రెండో విడత బస్సు యాత్ర షెడ్యూల్ విడుదల కానప్పటికీ దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాలో ఆయన పర్యటించే అవకాశం ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ?. రాష్ట్రానికి మళ్ళీ రాహుల్ గాంధీ వస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బస్సు యాత్ర రెండో విడత ఈనెల 28 నుంచి ప్రారంభం అవుతుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ తెలిపారు. అయితే పార్టీ షెడ్యూల్ ను , అందులో పాల్గొనే నేతల షెడ్యూల్ ను మాత్రం ఇంకా ఖరారు చేయలేదన్నారు. తనకున్న సమాచారం మేరకు నవంబర్ మొదటి నెలలో రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ వెల్లడించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ప్రదాన హామీలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 27,28 తేదీల్లో పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్ రావు ఠాక్రే, తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి,నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు రోజుకు రెండు నియోజికవర్గాల్లో పర్యటిస్తారన్నారు. అక్టోబర్ 31న రాష్ట్రంలో మళ్ళీ ప్రియాంక గాంధీ పర్యటిస్తారని,పాలమూరు జిల్లాలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు మహేశ్ గౌడ్. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొల్లాపూర్ నియోజికవర్గంలో ఏర్పాటు చేయనున్న " పాలమూరు విజయ భేరి " సభలో ఆమె పాల్గొంటారని మహేష్ కుమార్ గౌడ్ వివరించారు.

# భయపడొద్దు.. కలిసికట్టుగా పోరాడుదాం: భువనేశ్వరి



తిరుపతి: తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును 48 రోజులుగా జైల్లో పెట్టారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు చాలా ధైర్యవంతుడని, ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయలేరన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ప్రజలంతా రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారన్నారు. తిరుపతిలో నిర్వహించిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఎప్పుడూ కుటుంబ సమేతంగా తిరుమల వెళ్లే వాళ్లం. నిన్న మాత్రం ఒంటరిగా తిరుమలకు వెళ్లాల్సి వచ్చింది. చంద్రబాబు అరెస్టుతో మా కుటుంబసభ్యులం మొత్తం నాలుగు దిక్కులుగా విడిపోయాం" అని ఆవేదన వ్యక్తం చేశారు."అనంతపురానికి చంద్రబాబు కియా మోటార్స్, తిరుపతికి ఫాక్స్‌కాన్ కంపెనీలు తీసుకొచ్చారు. ఈ ప్రభుత్వం పెట్టే బాధలు తట్టుకోలేక రాష్ట్రానికి రావాల్సిన కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. ఇక్కడి యువతకు దక్కాల్సిన ఉద్యోగాలన్నీ వేరే రాష్ట్రాలకు పోతున్నాయన్నదే నా బాధ. 30 ఏళ్ల అనుభవం ఉన్న అమరరాజా సంస్థను వైకాపా ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెట్టింది. దీంతో ఆ సంస్థ పక్కరాష్ట్రంలో రూ. 9,300 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. హైదరాబాద్‌లో ఐఎస్‌బీ సంస్థ ఏర్పాటు కోసం చంద్రబాబు ఎంత కష్టపడ్డారో నాకు తెలుసు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీ అయినా వచ్చిందా. ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా? చంద్రబాబు రాజకీయ జీవితం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచే ప్రారంభమైంది. ఆయన ఆదేశాలతోనే బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నాను. దసరా శుభాకాంక్షలు చెబుతూ చంద్రబాబు లేఖ రాస్తే.. ప్రభుత్వానికి పనిలేనట్టు దానిపై కూడా విచారణ చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిపై కాకుండా.. లేఖపై విచారణ చేస్తూ సమయం వృథా చేస్తున్నారు. ఏ తప్పూ చేయకున్నా చంద్రబాబును అరెస్టు చేశారు.. చివరికి న్యాయమే గెలుస్తుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గొప్పతనం ఏంటి అంటే? అరెస్టులు, కేసులతో వేధించడం. ఇందులోనే ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉంది. మహాత్మా గాంధీ ఆనాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేస్తే, మనం.. వైకాపా ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయాల్సి వస్తోంది. మనం చేసే పోరాటం భవిష్యత్తు కోసమే. తెదేపా కార్యకర్తల్ని భయపెట్టేందుకు అక్రమ కేసులు పెడుతున్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 27-10-2023

## రెండో పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత ఆర్థిక వ్యవస్థ ఓరేంజ్‌లో దూసుకుపోతోంది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. 2030 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కట్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో టాప్-3లో స్థానం సంపాదిస్తుందని వెల్లడించింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ఆసియాలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నివలనున్నట్లు ఎస్ అండ్ పీ సంస్థ తెలిపింది. వేగవంతమైన వృద్ధి సాధిస్తోన్న దేశాల సరసన భారత్ చేరింది. ఇప్పటికే బ్రిటన్, ఫ్రాన్స్‌లను పక్కకు నెట్టిన భారత్, 2030 కల్లా జర్మనీని దాటేయనుంది. ప్రస్తుతం 25.5 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో అమెరికా అగ్రస్థానంలో ఉంది. చైనా 18 లక్షల కోట్ల డాలర్లు, జపాన్ 4.2 లక్షల కోట్ల డాలర్లు, జర్మనీ 4 లక్షల కోట్ల డాలర్లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే. 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని హెచ్ఎస్బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది.హెచ్ఎస్బీసీ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది. 2022లో 3.5 లక్షల కోట్ల డాలర్లుగా భారత ఆర్థిక వ్యవస్థ ఉంది. 2030 కల్లా 7.3 లక్షల కోట్ల డాలర్లకు చేరనున్నట్లు ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కట్ ఇంటెలిజెన్స్ నివేదిక వెల్లడించింది. దీంతో జపాన్‌ను అధిగమించి ఆసియా-పసిఫిక్‌లో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారే అవకాశం ఉందని ఎస్ అండ్ పీ సంస్థ తెలిపింది. 2030 నాటికి 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్నెట్ సదుపాయం లభించనుంది. 2020లో 50 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదార్లతో పోలిస్తే ఇది రెట్టింపు సంఖ్య. 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలోనే వేగవంతమైన వృద్ధి సాధిస్తున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగనుందని ఆర్థిక శాఖ నివేదిక తెలిపింది. బలమైన దేశీయ మూలాలు, ద్రవ్యోల్బణం తగ్గొచ్చన్న అంచనాలు ఇందుకు కలిసిరావొచ్చని అంచనా వేస్తోంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలు ఇవ్వడం కూడా ఇబ్బందికరమేనని అభిప్రాయపడింది.

## అండర్ 19 నేషనల్ ఫుట్ బాల్ టోర్నీ పోటీలకు ఎంపికైన దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థి.

- జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ లో జరగనున్న 67వ నేషనల్ ఫుట్ బాల్ టోర్నీకి ఎంపిక.



ఎంపికైన ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దీక్ష జూనియర్ కళాశాల సీఈవో తిరుమల రెడ్డి.

ఎమ్మిగనూరు అక్టోబర్ 26 విభారె న్యూస్.అండర్ 19 నేషనల్ ఫుట్ బాల్ టోర్నీకి జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్ర జట్టుకు దీక్ష జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ ఎంపీసీ చదువుతున్న శంకరుబండ బోయ ఎంపికయ్యారు. కళాశాలసీఈఓ తిరుమలరెడ్డి జాతీయ స్థాయిలో నేషనల్ ఫుట్ బాల్ టోర్నీ పోటీలకు ఎంపికైన యస్. బి.అభిని ప్రత్యేకంగాఅభినందించారు,ఇది ఎమ్మిగనూరుమండలానికే గర్వకారణం అని తెలిపారు. ఈ నేషనల్ ఫుట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 21 మంది ఎంపికైతే కర్నూలు జిల్లా నుంచి దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థి యస్ బి.అభికి చోటుదక్కింది. జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ లో జరగనున్న 67వ నేషనల్ ఫుట్ బాల్ టోర్నీ ఈ నెల 31 నుండి నవంబర్ 4 వరకు జరగనున్నాయి. ఈ నేషనల్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన యస్. బి. అభికి కళాశాల యాజమాన్యం సీఈఓ తిరుమలరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు అలాగే కావాల్సిన కొత్త బూట్లు , జెర్సీ అందజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## నంద్యాల జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో ఎసిబి ట్రాప్

### 5వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 26:-నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ను ఎసిబి అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం చిత్రేని పల్లెకు చెందిన రైతు బరిగెల చిన్నప్ప తనకు చెందిన 3 ఎకరాల పొలం ఆన్ లైన్ లోచుక్కల భూమిగా ఉండడంతో చుక్కల భూమి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు స్పందనలో కోరగా కలెక్టర్ చుక్కల భూమి తొలగించాలని ఆదేశాలిచ్చారు. కానీ ఆ భూమి చుక్కల భూమి నుంచి తొలగిచడానికి తనకు 30 వేలు ఇవ్వాలని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేయగా అంత లంచం ఇచ్చుకోలేని రైతు చెన్నప్ప ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. గురువారం నాడు 5000 రూపాయలు కార్యాలయంలో పనిచేసే డ్రైవర్ ద్వారా కిరణ్ కుమార్ రెడ్డికి అందజేశాడు. ఎసిబి డీయస్పీ వెంకటాద్రి అధ్వర్యంలో పక్కా పథకం ప్రకారం రైతు చెన్నప్ప నుంచి ఐదువేలు తీసుకుం టుండగా డ్రైవర్ ప్రకాష్ రెడ్డిని, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 14400కు ఫోన్ చేసి తెలపాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో డిఎస్పీతో పాటు సిఐ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి కి ఉరుసు ఆహ్వాన పత్రిక ను అందజేసిన దర్గా కమిటీ సభ్యులు




ఎమ్మిగనూరు అక్టోబర్ 26 విభారె న్యూస్.ఎమ్మిగనూరు పట్టణం హాసంబేగ్ విధి నందు గల హజరత్ మహెబూబె సుభహాని వారిఉరుసు మహోత్సవము నకు వైసీపీ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ని దర్గా కమిటీ సబ్యులు ఆహ్వానం ప్రతిని అందించడం జరిగింది.గంధము:తేది 26-10-2023 గురువారము సాయంత్రం 5-00 గంటలకు దర్గా నుండి గంధము హజరత్ సయ్యద్ తాజుద్దీన్ ఖాద్రి లౌబాలి సాహెబ్ ఆధ్వర్యములో ఊరేగింపు జరుగును.ఉరుసు :నేటి మధ్యాహ్నం 1 గం? కు అన్నదాన కార్యక్రమము జరుగును, రాత్రి 9-00 గంటలకు అలి జావిద్ వార్సి హైదరాబాద్ వారిచే ఖవాలి జరుగును.ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ని దర్గా కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎ. ఇమ్రాన్, ప్రెసిడెంట్ కైసర్ సెక్రటరీ కోశాధికారి యు. కైసర్, న్యాయ సలహాదారుడు యు. అష్రాఫ్, ఆర్టీసీ ఖాజా అన్వర్ జామియా మజీద్ అధ్యక్షులు ఖాసీం బేగ్ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్. టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్, సయ్యద్ చాంద్ పాల్గొన్నారు

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం ఎర్రన్న గుండెపోటుతో మృతి నివాళులు అర్పించిన తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి





పెద్దకడబూరు అక్టోబరు 26 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం మురువణి గ్రామంలో బోయ చంటి సోదరుడు టిడిపి కార్యకర్త ఎర్రన్న గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు విషయం తెలుసుకున్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి మృతి దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం సమాధి దగ్గర మట్టి ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు కుటుంబానికి అండగా ఉంటాం అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు తెలుగుదేశం పార్టీ పాలకుర్తి తిక్క రెడ్డి గారు ఎల్లవేళలా మీకు అండగా ఉంటారని పాలకుర్తి దివాకర్ రెడ్డి అన్నారు అలాగే మట్టి ఖర్చులకు సహాయం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య సురక్ష లో మెరుగైన వైద్యం డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 26:-జగనన్న ఆరోగ్యసురక్ష లో మెరుగైన వైద్యం లభిస్తుందని డాక్టర్ అంకి రెడ్డి అన్నారు . గురువారం హరిజన వాడ ఎమ్ జీ ఓ కాలనీ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పరిశీలించారు . జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే .. సురక్ష కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు మందులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి . పలువురు డాక్టర్లు. సచివాలయ హెల్త్ సెక్రటరీలు . ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కేంద్రం.




గోనెగండ్ల అక్టోబర్ 26;-విభారెన్యూస్ ప్రతినిధి:-గోనెగండ్ల మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో జగనన్న సురక్ష శిబిరం ఏర్పాటు చేశారని వైద్య అధికారులు తెలిపారు. రోగులు, బీపీ, షుగర్, థైరాయిడ్, వంటి సమస్యలు వైద్యం చేయించుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారని . మాలాంటి బీదలకు జగనన్న ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారని ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి : జిల్లా సీపీఐ నాయకుల ఆవేదన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 26:-. నంద్యాల జిల్లాలో తిరుమలగిరి ఎస్టేట్. అగ్రసేని ఎస్టేట్ పేర్లతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న బీకేసింగ్ భూ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించకపోతే సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సిపిఐ నాయకులు హెచ్చరించారు. పాణ్యం మండలం.కవులూరు గ్రామంలో తిరుమలగిరి. అగ్రసేని ఎస్టేట్ యజమాని బి.కే.సింగ్ ప్రభుత్వ భూముల కబ్జాలపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం పాణ్యం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాహాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు.

## మద్యం మత్తులో కారు డ్రైవింగ్

### వ్యక్తికి తీవ్ర గాయాలు

సత్తెనపల్లి,పల్నాడు జిల్లా నరసరావుపేట లోని సత్తెనపల్లి రోడ్డులో కారు విధ్వంసం సృష్టించింది. మద్యం మత్తులో కార్ నడుపుతూ రోడ్డుపై వచ్చిన వారిని గుద్దుకుంటూ వెళ్తున్న క్రమంలో కుచ్చళ్లపాటి అనిల్ కుమార్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అనిల్ కుమార్ ను స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనిల్ కుమార్ కాలుకి తీవ్రగాయాలయ్యాయి. బాధితుడు ఇస్సప్పాలెం అమ్మవారి గుడి ఎదుట తన కొబ్బరికాయలు దుకాణం నడుపుతున్నాడు.

# పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 26 మానవ సేవే మాధవ సేవ అని, సమాజ సేవ చేయడం ఓ అదృష్టం అని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం నాడు సంస్థ ముఖ్య సభ్యుడు, సేవా తత్పరులు కొండపేట హుమాయున్ పుట్టినరోజుని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో, వృద్ధాశ్రామాల్లో అన్నదానం చేపట్టి వందలాది మంది ఆకలి తీర్చారు. అనంతరం హోసన్న వృద్ధాశ్రమం మరియు కాశిరెడ్డి నాయనా సేవాశ్రమం నందు గల వృద్ధులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పలు గ్రామాల ప్రజలు హుమయున్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపగా, ఆశ్రమ వృద్ధులు హుమాయున్ ని దీవించి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి సభ్యులు, హుమయున్ కుటుంబ సభ్యులు, మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# చిరుతపులులను బంధించేందుకై కెమెరాలు ఏర్పాటు

## జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్ రెడ్డి



కోసిగి, అక్టోబరు 26(విభారె న్యూస్)గత మూడు సంవత్సరాలుగా కోసిగి గ్రామ ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న చిరుత పులుల జాడను గుర్తించి బంధించడం కొరకు అటవీశాఖ అధికారులు ఎట్టకేలకు కోసిగి కొండలో గురువారం కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్ రెడ్డి, అటవీశాఖ రేంజ్ అధికారి తేజశ్విని, సెక్షన్ అధికారి మహీధర్ నాయుడు, బీట్ ఆఫీసర్ అనురాధ, నేషనల్ వైల్డ్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ కార్యకర్త శ్రీధర్ లు కోసిగి లోని తిమ్మప్ప కొండ, సత్యమ్మ అవ్వ గొంది, బసవన్న కొండ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ అక్కడి ప్రజలను, గర్రెలు, మేకల కాపరులను కలిసి చిరుత పులుల సమాచారం పై కొండ ప్రాంతంలో నివసించే ప్రజలను గొర్రెల కాపరులను సమాచారన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, గొర్రెల కాపరులు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ చిరుత పులుల వల్ల కంటిమీద కునుకు లేకుండా పోయిందని, తాము పెంచుకున్న గొర్రెలు, మేకల పై చిరుత పులులు దాడి చేసి చంపాయని గోడు చెప్పుకున్నారు. సాధ్యమైనంత త్వరలో చిరుత పులులను బందించి తమకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రానురాను అడవి జంతువులు ఉండే అడవి శాతం తగ్గుముఖం పట్టిందని, దాంతో అవి ఆహారం, నీళ్ల సంవృద్ధిగా లభించే కొండలను స్థావరాలుగా చేసుకున్నాయని చెప్పారు. కోసిగి కొండలో సంచరిస్తున్న చిరుతలను పట్టు కోవడంలో భాగంగా తిమ్మప్ప కొండ, సత్యమ్మ అవ్వ గొంది, బసవన్న కొండ ప్రాంతాల్లో కెమెరాలను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా చిరుతల సంచారాన్ని గుర్తించి బోన్లు ఏర్పాటు చేసి చిరుతలను బంధిస్తామని తెలియ జేశారు. చిరుతలు సంచరించే ప్రదేశాల్లో నివాసం ఉండే ప్రజలు తమరు పిల్లలు, పెద్దలు బహిర్భూమి కోసం కొండలోకి వెళ్ళరాధని, రాత్రి వెళ్లలో ఆరుబయట పాడుకోరాధని సూచించారు. చిరుత పులులు కనిపిస్తే వాటిమీద దాడి చేయకుండా సమాచారన్ని ఫారెస్ట్ అధికారులకు చేరవేయాలని తెలిపారు.

# యువత క్రీడల్లో రాణించాలి..

**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి 5కె విజేత మల్లికార్జునకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మండల ఇంచార్జీ శ్రీ పి మురళీమోహన్ రెడ్డి5వేల రూపాయలు ప్రోత్సహక బహుమతి అందజేత**



కోసిగి, అక్టోబర్ 26 (విభారె న్యూస్) నేటి ఆధునిక ప్రపంచంలో యువత అన్ని రంగాల్లో రాణించడంతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పుట్టిన గడ్డకు పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం కోసిగి మండల పరిధిలోని కందుకూరు డీలర్ రమేష్, హానుమంతి దంపతుల కుమారుడు కోసిగి మల్లికార్జున కడప జిల్లా వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్ నందు 10వ తరగతి చదువుతున్నాడు. మల్లికార్జున ఈనెల 14,15,16వ తేదీన వరంగల్ నందు జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ మీట్లో 5కిలోమీటర్ల పరుగుపందెంను కేవలం 25.43 నిమి షాల్లో సాధించి, ప్రథమ స్థానం లో నిలిచాడు. అందులో భాగంగా



స్థానిక నాయకులు/వైకాపా మండల అధ్యక్షులు బెట్టనగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే వై బాల నాగిరెడ్డి మండల ఇంచార్జీమురళీ మోహన్ రెడ్డి ను మర్యాదపూర్వకంగారాంపురంలో కలిశారు. ఈసందర్భంగా మల్లికార్జు నను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మురళీ రెడ్డి అభినందనలు తెలిపిన అనం తరం 5వేల రూపాయలు ప్రోత్సహక బహుమతి అందజేశారు. ఈకార్యక్ర మంలో యంపీపీ ఈరన్న, నాడిగేని నాగరాజు,కోసిగయ్య, కామనదొడ్డి నరసింహులు గౌడ్, కాంట్రాక్టు నాగ రాజు,నాగిరెడ్డి, నారాయణ, బీమా రెడ్డి,దేవేంద్ర, హనుమంతు ,బుడ్డయ్య ,శివరాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణ బేరిని జయప్రదం చేయండి

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- అక్టోబర్ 26 అసమానతలు లేని అభివృద్ధికై-ప్రజా ప్రణాళిక అమలు కోసం జరుగు “సిపిఎం ప్రజా రక్షణ భేరి”ని జయప్రదం చేయండి:-సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రణాళిక అమలుకై అసమానతలైన అభివృద్ధి కోసం ఈనెల 30 నుండి నవంబర్ 15 వరకు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగు ప్రజారక్షణభేరి బస్సు జాత ఈనెల 31న నంద్యాల పట్టణంలో పెద్ద ఎత్తున జరుగు ప్రజా రక్షణ భేరి బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎంపట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షమీం బేగం పిలుపునిచ్చారు గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 31 సాయంత్రం నాలుగు గంటలకు నంద్యాల పట్టణంలో జరుగు ప్రజా రక్షణ బేరి నీ జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ముందుగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం నందు సిపిఎం సీనియర్ నాయకులు కొండయ్య గారు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణకార్యదర్శి నక్కి శ్రీకాంత్, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం మాట్లాడుతూ నవంబరు 15వ తేదీన ప్రజారక్షణ భేరి పేరుతో విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు దీనికి ముందు మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు బయలుదేరుతాయని పేర్కొన్నారు.రాష్ట్ర రాజకీయాలు ప్రజా సమస్యల చుట్టూ కాకుండా రాజకీయ పార్టీల సొంత ఎజెండాల చుట్టూ తిరుగుతున్నాయని, వీటిని ప్రజాసంక్షేమం చుట్టూ మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు దీనిలో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు రాష్ట్రంలో కరువు తీవ్రంగాఉందని 339మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నాయని కృష్ణా డెల్టాలో కొన్ని వేల ఎకరాల్లో పంట ఎండిపోతోందని తెలిపారు దీనిపై ఎన్యూమరేషన్ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు రైతుభరోసా కేంద్రాలకు అదనపు సిబ్బందిని నియమించి కరువు నుండి కాపాడేందుకు ప్రయత్నం ప్రారంభించాలని సూచించారు పంట దెబ్బతినడం వల్ల వరిలో తాలు, తప్ప వస్తుందే తప్ప ఉపయోగం ఉండదని అన్నారు చాలా ప్రాంతాల్లో ప్రజలకు తాగేందుకు మంచినీరు కూడా లేవని, జ్వరాలు పెరుగుతున్నాయని అన్నారు. వైరల్ ఫీవర్లు వస్తే ఎక్కువ రోజులు ఉండటం, వచ్చినవారు నిస్సత్తుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై ప్రభుత్వం ప్రత్యేక వైద్య, పరిశోధకుల బృందాన్ని ఏర్పాటు చేసి జ్వరాలకు మూల కారణాలు గుర్తించి దాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు రాష్ట్ర మంత్రి వేణుగోపాలకృష్ణ నవంబరు 15 నుండి కుల గణన చేస్తామని చెబుతున్నారని ఇది నాన్ సీరియస్ ప్రకటన అని, ఎలాంటి చట్టబద్ధత గానీ, ఎగ్జిక్యూటివ్



ఆర్డర్ గానీ లేదని తెలిపారు.వలంటీర్లతో చేయిస్తామని చెబుతున్నారని, దీనివల్ల కొత్త తగాదాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి రెవెన్యూ యంత్రాంగం ద్వారానే ఈ సర్వే జరగాలని అన్నారు.జాతీయస్థాయిలో వివాదాస్పదంగా ఉన్న దాన్ని సాంకేతికంగా, వివాదరహితంగా చేయాలని, ప్రభుత్వంలో అటువంటి చర్యలేవీ కనిపించడం లేదని తెలిపారు. దీనిపై క్యాబినెట్ నిర్ణయం తీసుకుని ఒక పద్ధతి ప్రకారం చేయాలని అన్నారు. కులగణన చేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ బిసిలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఇందులో కనిపించడం లేదని, బిసి ఓట్లు గుంజుకోవాలనే తాపత్రయం కనిపిస్తోందని పేర్కొన్నారు. అన్ని కులాల లెక్కలు వస్తే భవిష్యత్‌లో అణగారిన తరగతులకు మేలుచేసే చర్యలకు అవకాశం ఉంటుందని అన్నారు. రేషన్‌కార్డు దారులకు దసరా పండుగకు బియ్యం, పప్పులు, నూనె ఇస్తారని ఈసారి అదేమీ లేదని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి పప్పులు, నూనె, బియ్యం అందరికీ ఇవ్వాలని కోరారు టిటిడి నిధుల్లో ఒకశాతం తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేయాలన్న నిర్ణయాన్ని విహెచ్‌పి లాంటి సంస్థలు వ్యతిరేకించడం దుర్మార్గమని తెలిపారు. అందరికీ మేలు జరిగే విధంగా టిటిడి అన్నిటినీకీ నిధులు ఇస్తున్నారని, దీన్ని మతపరమైన కోణంలో వ్యతిరేకించడం సరికాదని పేర్కొన్నారు. దాన్ని వివాదం చేసి ప్రజల దృష్టిని మళ్లించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని తెలిపారు. గుళ్లోకి ఇతర కులాల వారిని రానీయని వారు ఈ తరహా ప్రచారంతో మత విద్వేషాలు రగిలించే పనిచేస్తున్నారని విమర్శించారు. వారికి ప్రజల్లో విలువ లేదని, ఉన్మాదాన్ని రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని, ప్రభుత్వం కూడా చెక్‌పెట్టాలని కోరారు. కులగణన, జనగణన కలిపి చేయాలని సూచించారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే దీన్ని వాయిదా వేసుకుంటూ వస్తోందని అన్నారు. మహిళా బిల్లును 2029లో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదని పేర్కొన్నారు . రాష్ట్రంలో ఉన్న అసైన్డ్ భూముల వివరాలు తీయాలని డిమాండు చేశారు. కొత్తగా ఇస్తున్న పట్టాలు బి ఫారమా, ఒరిజినల్ పట్టాలా ముందు స్పష్టం చేయాలని వాటిని మహిళల పేరుతోనే ఇవ్వాలని కోరారు. పేదల పేరుతో పెద్దవాళ్ల పరం చెయొద్దని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు పంచేందుకు సిద్ధంగా ఉ ందని గుర్తించారని, అర్హులందరికీ పంపిణీ చేయాలని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి, రామలింగం, రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు ఇర్ఫానా బేగం, మండల అధ్యక్ష కార్యదర్శులు జే.అశోక్, మహబూబ్ బాషా, మహేంద్ర, సురేష్ ,సుధాకర్, భాస్కర్, రాజేంద్ర, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# 8 సార్లు కరెంట్ బిల్లు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానిదే

**చంద్రబాబుతోనే సంక్షేమం**
**రాష్ట్రంలో కనిపించని అభివృద్ధి**



మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 26 విభారె న్యూస్:- రాష్ట్రంలో ఎన్ని సార్లు విద్యుత్ బిల్లులు పెంచి ప్రజల పై భాగం మించిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని రాష్ట్ర మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. పట్టణంలోని స్వగృహంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆమె విమర్శలు గుప్పించారు. విద్యార్థులకు అమ్మ ఒడి వంటి పథకాల ప్రవేశపెట్టారని అయితే విద్యుత్ చార్జీల పెంపుతో అనేకమంది విద్యార్థులు అమ్మఒడి పథకానికి అనర్హులయ్యారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక్క ప్రాజెక్ట్ అయిన ప్రారంభించిందా అని ఆమె ప్రశ్నించారు. పట్టిసీమ ప్రాజెక్టు వల్ల ఉపయోగం లేదని నాడు విమర్శించిన జగన్మోహన్ రెడ్డి నేడు అదే పట్టిసీమ నీటిని వినియోగించుకుంటున్నారన్నారు. చంద్రబాబు హయాంలో ప్రారంభించిన పట్టిసీమ ముచ్చుమరి తప్ప ఈ ప్రభుత్వం ఏ ప్రాజెక్టు ప్రారంభించలేదన్నారు. ఆంధ్ర నీటిని తెలంగాణ ప్రభుత్వం తీసుకొని పోతున్న ఈ ప్రభుత్వం ఏమీ మాట్లాడడం లేదన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వాలంటూ కోరిన జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు తాకట్టు పెట్టారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్ప వన్నారు. ఈ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించిందన్నారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి బాటలో పైనిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడ కూడా కొత్త రోడ్డు కనిపించడం లేదని అలాగే విద్యుత్ సరఫరా కూడా సరిగా ఉండడం లేదన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలకు మేలు చేసే ఆలోచన లేదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. తెలుగుదేశం అధికారులకు వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందరికీ అందేలా తాము కృషి చేస్తామన్నారు.



# ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ఇంత ఊచకోత ఎప్పుడైనా చూశామా?: అచ్చెన్న

మంగళగిరి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో వైకాపాపై విముఖత పెరగడం వల్లే.. ఆ పార్టీ నేతలు బస్సు యాత్ర చేయాలనుకుంటున్నారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్య నేతలు సమావేశమై తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ‘పేదల గొంతు కోస్తున్న పెత్తందారు జగన్ రెడ్డి’ కరపత్రాన్ని ఆవిష్కరించారు. వైకాపా సామాజిక సాధికారత బస్సు యాత్రపై మండిపడ్డారు.డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఘటనపై ఎస్సీల్లో చైతన్యం కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. రేపల్లెలో పదో తరగతి చదివే బీసీ విద్యార్థి దహనం చేసిన ఘటనకు వైకాపా సమాధానం చెప్పేలా.. బస్సు యాత్రకు వచ్చే వైకాపా నేతలపై ఒత్తిడి తేవాలని నేతలు స్పష్టం చేశారు. నంద్యాలలో మైనార్టీ వ్యక్తి సలాం కుటుంబం ఆత్మహత్య ఘటనను వైకాపాకు గుర్తు చేయాలన్నారు. రద్దు చేసిన పథకాలపై సమాధానం చెప్పిన తర్వాతే వైకాపా బస్సు యాత్ర చేయాలని అచ్చెన్న డిమాండ్ చేశారు. “ ఎస్టీలవి 29 పథకాలు, మైనారిటీలవి 11 పథకాలు రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై ఇంత ఊచకోత ఎప్పుడైనా చూశామా? ఇన్ని అక్రమాలు ఎప్పుడైనా చూశామా? ఇన్ని అరాచకాలపై జగన్‌ను ప్రశ్నించే ధైర్యం ఏ మంత్రికైనా ఉందా?” అని అచ్చెన్న నిలదీశారు.

## ముస్లింల షాదీఖానా కొత్త భవనం ప్రారంభం



పెద్దకడబూరు అక్టోబరు 26 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిషత్ ఆఫీసు పక్కన సీఎండీఎఫ్ నిధులు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన షాదీఖానా భవనాన్ని గురువారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ముస్లింలకు సీఎం జగన్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి షాది ఖాన్ అడగడం జరిగింది ఎన్నో ఏళ్ల నుంచి మినిస్టర్లు చూశాం ఎమ్మెల్యేలు చూసాం ఇన్చార్జిలు చూసాం మా కోరిక నెరవేరు లేదు ఈరోజు మాట తప్పని మడమ తిప్పని నాయకుడు వై బాలనాగి రెడ్డి గారు ఓపెన్ చేసినందుకు బాలనాగి రెడ్డి గారికి అల్లా ఆశీస్సులు ఉండాలని పెద్దకడబూరు ముస్లిం సోదరులందరూ నమాజు చేయడం జరిగింది ఇటువంటి నాయకుడు మా తాలకు లో మరి ఎన్నో సంవత్సరాలు ఇటువంటి పాలన కొనసాగాలని ప్రార్థన చేయుచున్నాము ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, సర్పంచ్ రామాంజనేయులు, అధికారులు నాగేశ్వరరావు,తహశీల్దారు వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్ మండల అధికారులు వాలంటీర్లు కార్యకర్తలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేటి ఉ.10.గం.లకు శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో సమావేశం ఏర్పాటు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 26 విభారె న్యూస్.నవంబర్ 14న ప్రారంభమయ్యే కార్తీకమాస మును ఉద్దేశించి శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఈ నెల 27వ తారీఖు శుక్రవారం ఉదయం గం.10:00 కు సమావేశం నిర్వహిస్తున్నారని ఈ సమావేశంలో అయ్యప్పస్వామి దేవాలయలో జరిగే కార్యక్రమాలు, అన్నదాన కమిటీ తదితర అంశాలపై చర్చించాలని వారు తెలిపారు. కావున పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి భక్తాదులు పాల్గొని తమ,తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.

## పౌర సరఫరాల గోడౌన్ పాయింట్ ను తనిఖీ చేసిన ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్.



ఆదోని అక్టోబర్ 26 విభారె న్యూస్. ఎమ్మిగనూరు పౌర సరఫరాల గోడౌన్ పాయింటను గురువారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్... గోడౌన్ లో ఉన్న రేషన్ నిల్వ, రికార్డ్స్, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం కార్డ్ లబ్ధిదారులకు పంపిణీ చేసే ప్రక్రియలో ఏటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు,ఉప తాసిల్దార్ గురు రాజారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదు

**కౌతాళం మండలం కామవరం గ్రామంలో ఎల్ ఎల్ సి హెడ్ రెగ్యులేటర్ దగ్గర వంట వార్పు చేస్తూ నిరసన వ్యక్తం చేసిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్క రెడ్డి. చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు సక్రమంగా అందించాలి.**



కౌతాళం ( విభారె) రైతులకు సాగునీటిని సక్రమంగా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్క రెడ్డి అన్నారు. వారు కౌతాళం మండలం కామవరం గ్రామం దగ్గర ఉన్న ఎల్ ఎల్ సి హెడ్ రెగ్యులేటర్ దగ్గర కాలువను పరిశీలించి అనంతరం రైతులతో కలిసి వంట వార్పు కార్యక్రమం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు మాయ మాటలు చెప్పడం మాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు అందరు తరలి వచ్చి తాము పడుతున్న ఇబ్బందులును పాలకుర్తి తిక్క రెడ్డికి తెలియజేశారు. పాలకుర్తి తిక్క రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇన్ని కష్టాలు పడుతుంటే వైసిపి ప్రభుత్వానికి గాని, స్థానిక ఎమ్మెల్యే బాల నాగిరెడ్డికి గాని, చీమకుట్టినట్లు కూడా లేదు అని, రానున్న రోజుల్లో రైతులకు న్యాయం జరగకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని, ఎండిపోయిన పంటలకు తక్షణమే నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సాయిబాబా, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, కాశీ విశ్వనాథ్, బాపూరం వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, ఉమేష్ గౌడ్, రంగస్వామి, నబీ సాబ్, చిన్న బొంపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం.

కర్నూలు అక్టోబర్ 26 విభారె న్యూస్.నగర హిందూ బంధువు లకు, ఆధ్యాత్మిక భక్తులకు, హరిహర క్షేత్రంభక్తులకుతెలియ జేయు డం ఏమనగా పౌర్ణమిసందర్భంగా,పవిత్రతుంగభద్రా నది తీరాన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, భవాని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం,సంకల్ బాగ్, హరిహరక్షేత్రం,ఎన్.ఆర్.పేట .కర్నూలు లో శనివారము తెల్లవారు జామునచంద్ర గ్రహణం ఉన్నందువలన శనివారముఉదయ ము 9గంటలకుసామూహికశ్రీసత్యనారాయణస్వామివ్రతములు, సంక ల్పములుజరుగును.కావున భక్తులందరూ కోవిడ్ నిబంధనలు పాటి స్తూస్వామివారి పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిస్వామి వారియొక్కకృ పకుపాత్రులు కాగలరనికోరుచున్నా మనికర్నూల్ నగరబ్రాహ్మ ణసంఘంఆలయకమిటీవారు తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు: 9059000992, 9491526678, 9493300722,9247208609, 8074290549,9640130611.

# కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు,విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్.

**విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం.**



ఎమ్మిగనూరు అక్టోబర్ 26 విభారె న్యూస్.కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్,పీ.డీ.ఎస్.యూ జిల్లా కార్యదర్శి బి. మహేంద్ర బాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్,డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్,ఏఐఎస్ఏ,పీడీఎస్ఓ తాలూకా నాయకులు రాజు,సురేంద్ర బాబు లు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకుల 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబర్ 8 నాటికి వెయ్యి రోజులు అవుతున్న సందర్భంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొనడంతో పాటు నవంబర్ 8వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కి పిలుపునిచ్చారు.. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఫ్యాక్టరీ అనుబంధంగా ఇనుము గనులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంతం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజన చట్టంలో పేర్కొన్న హామీ ఇంతవరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు..కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడీని ఎందుకు అడగడం లేదని విమర్శించారు.. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పెద్దలు నిద్ర నటిస్తున్నారని రాష్ట్ర ప్రయోజనాల కంటే ముఖ్యమంత్రికి వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు కేసుల భయంతో మోడీ ముందు మోకరిల్లుతున్నారని భయపెట్టారు రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం రెండు సార్లు శంకుస్థాపన చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక యువతికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.. నవంబర్ 8వ తేదీ వరకు జిల్లాలో అన్ని మండలా నియోజకవర్గ కేంద్రాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు పత్రిక సమావేశాలు సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కేజీ టు పేజీ వరకు జరిగే విద్యాసంస్థల బంద్ కు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపే సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు విజేంద్ర, రంగస్వామి,మునిస్వామి,రామకృష్ణ, నరసింహ రెడ్డి ,విజయ్, ఖాదర్, సమీర్,రామకోటి,చక్రి,రవి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు (ఓపెన్ హౌస్) ఆయుధాల ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించిన జిల్లా ఎస్పీ



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 విభారె న్యూస్.జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాల పై విద్యార్థులకు అవగాహన.2 రోజుల (26 అక్టోబర్,27 అక్టోబర్) పాటు ఓపెన్ హౌస్ కార్యక్రమం.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయుధాల ప్రదర్శన శాల.పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతీ ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్. ప్రారంభించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు వినియోగించే ఆయుధాలు, కమ్యూనికేషన్,ఫింగర్ ప్రింట్ పరికరాలు,పాల్కన్ వాహనం ను ఒపెన్ హౌస్ కార్యక్రంలో భాగంగా ప్రదర్శనలో ఉంచారు.పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా (గురువారం 26 అక్టోబర్), (శుక్రవారం 27 అక్టోబర్ )2 రోజుల పాటు ఒపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసు వ్యవస్థ పనితీరు గురించి, పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాల గురించి కళాశాల,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. పోలీసు శాఖలో చేరే విధంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో, యువతలో ఉత్సాహాన్ని కల్పిస్తున్నామన్నారు. ఒపెన్ హౌస్ లోని ఆయుధాల గురించి విద్యార్థులకు జిల్లా ఎస్పీ, ఆర్ ఐ లు అవగాహన కల్పించారు .ఎలాంటి సందర్భంలో ఏ ఆయుధాన్ని వినియోగిస్తారు,వాటి పని తీరు గురించి అవగాహన కల్పించారు.ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు....డాగ్ స్క్వాడ్ బృందాలు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హెచ్ హెచ్ ఎమ్ డి గ్యారెట్, డిఎస్ ఎమ్ డి గ్యారెట్, ఎక్స్ ప్లోజివ్ డిటెక్టర్ , డ్రాగన్ లైట్ , ప్రోడర్, బాంబు డిస్పోజల్ టీం,ఎక్స్ టెన్షన్ మిర్రర్, బాంబు సూట్,వెహికల్ ఇన్ స్పెక్షన్ మిర్రర్,బాంబ్ బ్లాంకెట్, బాంబ్ షీల్డ్, లెడిష్ ఎన్ క్లోజర్, 410 మస్కెట్,22 రైఫిల్,ఎల్ ఈ ఇన్ ఫీల్డ్ షార్ట్ మాగజైన్, 303 జి.ఎఫ్ రైఫిల్, 12 బోర్ పంప్ యాక్షన్ గన్, 7.62 ఎంఎం ఎస్ ఎల్ ఆర్, 7.62 ఎం ఎం ఎఫ్ ఏ ఎల్, ఏ.కే 47 రైఫిల్, యుబిజిఎల్,5.56 ఇన్సాస్ రైఫిల్,9 ఎం.ఎం.కార్బైన్,.380 రివాల్వర్,9 ఎం.ఎం ఫిస్టోల్,గ్లాక్ పిస్టల్, విఎల్ పిస్టోల్, .303 రైట్ గన్,1.5 ఫెడరల్ గ్యాస్ గన్,38ఎమ్ఎమ్మల్టీ ఎల్ లాంచర్,51 ఎం ఎం మోర్టర్,ఇన్ స్ట్రక్షనల్ గ్రానైడ్,ఫైబర్ లాఠీ,బి.పి జాకెట్, స్టోన్ గార్డు, హెల్మెట్,బాడీ ప్రొటెక్టర్, 303 ఎల్ ఎమ్ జి,7.62 ఎం ఎం ఎల్ ఎమ్ జి, పాల్కన్ వాహనం,తదితర ఆయుధాలను ప్రదర్శనలో ఉంచారు.సిస్టర్ స్టానిస్లాస్ మెమోరియల్ స్కూల్, కెవియర్ కళాశాల, మాంటిస్సోరి స్కూల్, సెయింట్ జోసఫ్ స్కూల్, రవింద్ర విద్యానికేతన్ స్కూల్,లిటిల్ కాలర్స్ స్కూల్, ఐడియల్ స్కూల్, అధీనా స్కూల్ , శ్రీ లక్ష్మి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాస రెడ్డి ,ఆర్ ఐలు రమణ, పోతు రాజు,ఆర్ ఎస్సైలు, కమ్యూనికేషన్,ఫింగర్ ప్రింట్ పోలీసుసిబ్బంది ఉన్నారు.

## శ్రీనివాసులు ఆత్మహత్య కు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి.: సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్




-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 26:-. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలంలో గల తుడుములదిన్నె గ్రామం యందు దళితుడు శ్రీనివాసులు ను మానసికంగా హింసించి ఆయన ఆత్మహత్యకు కారకులైన నిందితులు తుడుములదిన్నె గ్రామానికి చెందిన పేరెడ్డి మోహన్ రెడ్డి, కర్నాటి శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలను పోలీస్ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టి వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే భాస్కర్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ ఘటనకు కారకులైన వారికికఠిన శిక్ష పడేలా పోలీస్ అధికారులు తగిన చర్యలు చేపట్టా లని అన్నారు.ఆ కుటుంబంలోపెద్దదిక్కైనా శ్రీనివాసులు మరణిం చడంతోఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగ కోకుండా ఆ కుటుంబ సభ్యులను పోలీసు అధికారులు భరోసా కల్పించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**